# బీసీ బంద్ ప్రశాంతం

## కదం తొక్కిన బడుగు నాయకులు



బీసీ సంఘాల జేపీసీ పిలుపు మేరకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో శనివారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాజకీయ పార్టీలు బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో విద్యాసంస్థలు సెలవులు ప్రకటించాయి. అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన తెలుపడంతో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మరోవైపు వ్యాపార, వాణిజ్య సంస్థలు సైతం బంద్‌కు మద్దతుగా నిలిచాయి. అన్ని రాజకీయ పార్టీలు బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 19 అక్టోబర్ 2025 | ■ 13 పేజీలు


■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ పాల్గొన్న నాలుగు గ్రామాల దండారి బృందాలు ■ ఉట్టిపడిన ఆదివాసి సంస్కృతి
■ ఆకట్టుకొన్న గుస్సాడి, చాచోయ్ నృత్యాలు ■ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి
■ దండారి సంబరాన్ని విక్షేందుకు తరలివచ్చిన జనం ■ ఆనందంలో మునిగి తేలిన అడవి బిడ్డలు
■ దండారి బృందాలతో కలిసి నృత్యం చేసిన ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్
■ ఆదివాసీ యువతి, యువకులు చదువుపై ప్రత్యేక శ్రద్ధత చూపాలి..
■ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిది
■ గుస్సాడీలతో కలిసి కోలాటం ఆడిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఆదివాసీ సంస్కృతిలో విశిష్ట ప్రాధాన్యత కలిగి ఉన్న దండారి సంబురాలు అడవి ఒడిలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గుస్సాడి,చాచోయ్-చాయ్ నృత్య గానాలతో గోండుగుడాలు మైమర్చిపోతున్నాయి. శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఉట్నూర్ లోని తన నివాసంలో దండారి బృందాలకు ఆతిత్య మిచ్చారు. రాజంపేట, టక్కుగూడ, దుర్గాపూర్, కల్లూర్ గూడ గ్రామాలకు చెందిన దండారి బృందాలు పాల్గొన్నాయి.దండారి బృందాలకు ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ దంపతులు వారి కాళ్ళు కడిగి స్వాగతం పలికారు. ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన సంబరాల్లో దండారి బృదాలు నృత్య గానాలు ప్రదర్శించారు. దండారి వేడుకలకు వీక్షేందుకు వేలాది మంది హాజరయ్యారు. దీపావళి సందర్బంగా దండారి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవా యితీగా వస్తుంది.తమ సంస్కృతిని, సంప్రదాయలను కంటికి రెప్పల్లా కాపాడుకొనే ఆదివాసులు దండారి ఉత్సవాలను ఎంతో నిష్టతతో నిర్వహిస్తారు. అంగరంగ వైభవం సాగిన దండారి ఉత్సవాలు ఎమ్మెల్యే ఇంట ఆదివారం కూడ సాగనున్నాయి. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ మాట్లాడుతు ఆదివాసులు తమ సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు.





# ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఇంట దండారి ఉత్సవాలు



13

## వయోవృద్ధుల సంక్షేమం కోసం
## న్యాయ సేవల కేంద్రాలు

సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యువరాజా

## నిర్మల్‌లో భారీ చోరీ



5

2





## అమెరికాలో రోడ్డు ప్రమాదం
### మంచిర్యాలకు చెందిన
# తల్లి, కూతురు మృతి

### కుమ్రం భీం జిల్లాలో దారుణం
## నిండు గర్భిణిని హతమార్చిన మామ



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలంలో దారుణం చోటు చేసుకుంది. గెర్రే గ్రామంలో రాణి అనే 9 నెలల గర్భిణిని ఆమె మామ సత్యనారాయణ హత్య చేశాడు. గొడ్డలి, కత్తితో నరికి ప్రాణాలు తీశాడు. సత్యనారాయణ కుమారుడు శేఖర్ అదే గ్రామంలో ఉండే రాణిని ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నాడు. వేర్వేరు కులాలు కావడంతో శేఖర్ తల్లిదండ్రులు పెళ్లికి అంగీకరించలేదు. ఈ క్రమంలో శేఖర్ కుటుంబంలో కలహాలు చెలరేగాయి. దీంతో శేఖర్, తన భార్యతో కలిసి అత్తవారింట్లోనే ఉంటున్నాడు. శనివారం అత్తమామలతో పాటు శేఖర్ అడవికి వెళ్లినట్లు తెలుసుకున్న సత్యనారాయణ.. ఎవరూ లేనిది చూసి రాణిని హత్య చేశాడు.

11



## బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటే

■ బీసీ రిజర్వేషన్ల కోసం కట్టుబడి ఉన్నాం
■ కేంద్రం రిజర్వేషన్‌లు అమలు చేయాలి
■ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ

# పనులను వేగవంతం చేయాలి

- సంబంధిత అధికారులు పర్యవేక్షించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులు, ఆస్తి పన్నులు వసూలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు కాబడి పనులు ప్రారంభం కానీ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వంగా ప్రారంభించేలా చూడాలని, బేస్మెంట్, లెంటల్, స్లాబ్ ల స్థాయిల వారీగా జరిగిన నిర్మాణ పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఫోటోలను పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. వివిధ కారణాలతో నిలుపుదల జరిగిన లబ్ధిదారుల వివరాలతో జాబితా రూపొందించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయాలని, మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించాలని, ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపాలిటీలకు సంబంధించి అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ప్రభు త్వం నిరుపేదలకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బేస్ మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిల వారీగా పూర్తయిన పనులకు లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసు కను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు. మున్సిపాలిటీల పరిధిలో అనధికార నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మురుగు కాలువల నిర్మాణాలలో సామాజిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు శ్రద్ధ వహించాలని, నివాస ప్రాంతాలు, మురుగు కాలువలు, అంతర్గత రహదారులపై ఎప్పటికప్పుడు చెత్తను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించేలా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్ మోహన్ రావు, గృహ నిర్మాణ శాఖ పి.డి. బన్సీలాల్, గృహ నిర్మాణ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా ఇనుప విద్యుత్ స్తంభాలు

## పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



**బోథ్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కనుగుట్ట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు రక్షణ వలయం లేకుండా ఉండడంతో గ్రామస్తులు, విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు రక్షణ వలయం లేకుండా ఉండడం, ఇనుప స్తంభాలు నీటిలో ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. వర్షం పడితే దాని చుట్టూ నీరు చేరి ఉండడంతో అదే దారిలో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు కూడా భయాందోళనకు లోనవుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినా పట్టించుకోవడం లేదని పశువులు, విద్యార్థులు, రైతులు, ఆ దారి వెంట వెళ్తుండటంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంటుందని అన్నారు. అనుకోని ప్రమాదం జరగక ముందే ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు గుర్తించి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు రక్షణ వలయం ఏర్పాటు చేసి ఇనుప స్తంభాలను తీసేసి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అంతే కాకుండా గ్రామంలో ఉన్న ఇనుప విద్యుత్ స్థంబాలు తుప్పు పట్టి పడిపోయే అవకాశం ఉంది. ప్రమాదం జరగకముందే ఇనుప స్తంభాలు మార్చి సిమెంట్ స్తంభాలు వేయాలని గ్రామస్తులు విద్యుత్ అధికారి శ్రావణ్ కు వినతిపత్రం అందించారు.



## గంజాయి సాగు చేస్తున్న

# నలుగురిపై కేసు నమోదు


**ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

గంజాయి మొక్కలు సాగు చేస్తున్న 4 గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సిర్పూర్ యు మండలంలోని బాబ్జిపేట గ్రామంలో గంజాయి సాగు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు మూడు వేర్వేరు చోట్ల సోదాలు నిర్వహించి 32 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే జైనూర్ మండలంలోని మాన్కుగూడలో సోదాలు చేసి 4 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని సిర్పూర్ (యు)కు చెందిన పెందూర్ భీంరావ్, కొబాడ చిత్తు, లింబారావు, జైనూర్‌కు చెందిన శ్యాం రావు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో లింబారావూ పరారీలో ఉన్నట్లు చెప్పారు.

# ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**మామడ, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎంపీడీవో సుశీల్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణానికి విడతల వారీగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఇండ్లను వేగంగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి శ్రావ్య పాల్గొన్నారు.



# కోతుల దాడిలో మహిళలకు గాయాలు

**కుభీర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

మండలంలోని గోడపూర్ గ్రామంలో కోతి దాడి చేయడంతో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు గమనించు గాయపడిన భోజబాయి, సరస్వతిని బైంసా ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఒకరికి కాలుకు, మరొకరికి మోచేతి వద్ద గాయపరచింది. ఇంట్లోకి చొరబడడం.. మహిళలు భయంతో అరవడంతో గాయాలయ్యాయి. గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని స్థానికుల వాపోతున్నారు.



## అమెరికాలో రోడ్డు ప్రమాదం

## మంచిర్యాలకు చెందిన

# తల్లి, కూతురు మృతి



**తాండూర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

అమెరికాలో రోడ్డు ప్రమాదం జరిగి మంచిర్యాలకు చెందిన తల్లి, కూతురు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్లితే.. మంచిర్యాల పట్టణంలో రెడ్డి కాలనీకి చెందిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాత విఘ్నేష్-రమాదేవి దంపతులు. వీరికి ఇద్దరూ కూతుర్లు స్రవంతి, తేజస్వి. వీరు భర్త, పిల్లలతో అమెరికాలో ఉంటున్నారు. ఇటీవల విఘ్నేష్ తన భార్య రమాదేవితో కలిసి అమెరికాలో ఉంటున్న ఇద్దరూ కూతుర్ల వద్దకు వెళ్లారు. విఘ్నేష్ చిన్న కూతురు తేజస్వి రెండు రోజుల క్రితం నూతన గృహ ప్రవేశం చేశారు. స్రవంతి కూతురు పుట్టిన రోజు ఉండటంతో శనివారం విఘ్నేష్, రమాదేవి, తేజస్వి, తేజస్వి భర్త కిరణ్ కుమార్, ఇద్దరూ పిల్లలు కారులో స్రవంతి ఇంటికి బయలుదేరారు. వీరి కారును ట్రక్కు ఢీ కొట్టింది. దీంతో రమాదేవి(52), తేజస్వి (32), ప్రమాదంలో మరణించారు. కారులో ఉన్న విఘ్నేష్, అల్లుడు కిరణ్ కుమార్, పిల్లలకు గాయాలైనట్టు బంధువులు తెలిపారు. విఘ్నేష్ గతంలో తాండూర్ మండలంలోని మాదారం టౌన్ షిప్ లోని సింగరేణి డిస్పెన్సరీ వార్డ్ బాయ్‌గా పని చేశారు.

# పాఠశాలను మూసివేయించిన నాయకులు

**తాంసి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ సంఘాల పిలుపు మేరకు బంద్ పాటించాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని కప్పర్ల గ్రామంలోని స్థానిక జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలకు వెళ్లి విద్యార్థులను బడి నుంచి బయటకు పంపించారు. అదే విధంగా ప్రైవేట్ వ్యాపారాలను మూసివేశారు. బీసీ లకు 42 % శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తాంసి ఎస్సై జీవన్ రెడ్డి చేరుకొని బంద్ ప్రశాంతంగా నిర్వహించేలా పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నారాయణ, బీఆర్ఎస్ నాయకులు మహేందర్, బుజ్జన్న, రాజేష్, బిజేపీ నాయకులు సదానందం, నారాయణ, మహేందర్ తదతరులు పాల్గొన్నారు.





## అసెంబ్లీలో మద్దతు ఇచ్చి..
## పార్లమెంట్‌లో ఎందుకు ఇస్తాలేదు?

ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)
బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంది బీజేపీ అని కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి శ్యాం నాయక్ ఆరోపించారు. శనివారం జిల్లాలో బీసీ సంఘం నాయకులు చేపట్టిన బంద్ కాంగ్రెస్ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించింది. అందుకు అనుగుణంగా అసెంబ్లీలో తీర్మానం చేసి.. పార్లమెంటు ఆమోదం కోసం పంపించాం. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వలేదని తెలిపారు. అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీజేపీ పార్లమెంట్ లో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బీజేపీ నాయకులు ఇష్టం లేదని.. అందుకే మా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే.. కోర్టు ద్వారా బీజేపీ అడ్డుకుందని వాపోయారు. ఇప్పటికైనా ఈ డ్రామాలు ఆపి బీసీ రిజర్వేషన్ మద్దతు ఇవ్వాలని కోరారు.

## బీసీ సంఘాల ఆందోళన



ఆదిలాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)
బీసీలకు 42% రిజర్వేషన్ల పై బీసీ సంఘాల బంద్‌కు పిలుపులో భాగంగా శనివారం ఆదిలాబాద్ బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. బస్టాండ్ వద్దకు చేరుకొని బస్సులను బయటకు వెళ్లనీయకుండా బస్టాండ్ గేట్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కాగా ఎటు వంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుల పర్యవేక్షణలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించాలని 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘాలనాయకులు, రాజకీయ పార్టీలు పాల్గొన్నాయి.

## ముధోల్ బీసీ అఖిలపక్ష జేఏసీ ఎన్నిక

ముధోల్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)
ముధోల్ మండల బిసి అఖిలపక్ష జేఏసి కార్యవర్గాన్ని బిసి సంఘం సీనియర్ నాయకుడు రోళ్ళ రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిసి సంఘం అఖిలపక్షం జేఏసి మండల అధ్యక్షుడుగా బోయిడి అనిల్, (ముధోల్ ), ఉపాధ్యక్షుడుగా సాపేవార్ కిష్టయ్య(గన్నోర), గడ్డం సుభాష్ (ముధోల్) ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ ( అష్ట), సహాయ కార్యదర్శి రుమెల్ల జీవన్ (ముధోల్), సలహాదారుగా రవికిరణ్ గౌడ్ (తరోడ),మెత్రి సాయినాథ్ (ముధోల్ ),దత్తాద్రి (ఎడ్ బిడ్), కిషన్ పటేల్ (ముధోల్)లను ఎన్నికైనట్లు ఒక్క ప్రకటనలో తెలిపారు. మండలంలో బీసీల ఐక్యత కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం ఉద్యమిస్తామని వారు తెలిపారు.



# ఉత్తమ డాక్టర్ అవార్డు స్వీకరించిన డా.కృష్ణమోహన్

చెన్నూర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణానికి చెందిన డాక్టర్ పోట్లల కృష్ణమోహన్ వైద్య వృత్తిలో ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ మరొకసారి ఉత్తమ డాక్టర్ అవార్డుకు ఎంపిక అయ్యారు.హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కృష్ణమోహన్ కు 2025 సంవత్సరం హెల్త్ కేర్ ఉత్తమ డాక్టర్ అవార్డు ప్రదానం చేశారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరియు మాజీ రాష్ట్ర మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఆయనకు అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ.. తనకు అవార్డుకు ఎంపిక చేయడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని తనకు అవార్డుకు ఎంపిక చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో పని చేస్తున్న వైద్యులు మరియు చాలా మంది పేషెంట్లు ఫోన్ ద్వారా సంప్రదించి సూచనలు సలహాలు పొందుతున్నారు. కృష్ణమోహన్ ఉత్తమ డాక్టర్ కు అవార్డు లభించడంతో చెన్నూరు పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ కృష్ణమోహన్‌కు తొందరలోనే చెన్నూరు పట్టణ ప్రజల తరపున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఆయన మిత్ర బృందం తెలిపారు.




## భీమినిలో బీసీ సంఘాల బంద్ విజయవంతం

భీమిని, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)
భీమిని మండల కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుమేరకు శని వారం భీమిని మండలం కేంద్రంలో వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంధు పాటించాయి. బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భీమిని మండల కేంద్రంలో బంధు విజయవంతమయ్యేలా అన్ని పార్టీల నాయకులు, యువకులు ప్రచారం నిర్వహించారు. బీసీ సంఘాల బంద్‌కు మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, నాయకులు, యువకులు భీమినిలో వ్యాపారస్తులు బంద్‌కు నిర్వహించాలని రోడ్డుపై నినాదాలు చేస్తూ తమ మద్దతును ప్రకటించారు.



## మద్యం మత్తులో తండ్రిని చంపిన తనయుడు





జన్నారం, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)
మద్యం మత్తులో కన్న తండ్రిని కుమారుడు హత్య చేసిన గటన జన్నారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. లక్సెట్టిపేట సీఐ రమణమూర్తి, జన్నారం ఎస్సై అనూష వెల్లడించిన వివరాల ప్రకారం.. మండలంలోని జన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని సేవాదాస్ నగర్‌కి చెందిన జాదవ్ శంకర్ నాయక్ (50) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని కుమారుడు జాదవ్ నూర్ సింగ్(30) మద్యానికి బానిసై రోజు తాగి కుటుంబ సభ్యుల తో గొడవపడుతుండేవాడు. ఈ క్రమంలోనే నూర్ సింగ్ మద్యానికి బానిస కావడం.. తరుచూ గొడవ పడుతుండటంతో ఆయన భార్య, పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లిపోయింది. నిత్యం మద్యం సేవించి రావడం.. తండ్రి శంకర్ నాయక్‌ని డబ్బులు ఇవ్వాలని వేధించేవాడు. శనివారం నూర్ సింగ్ మద్యం మత్తులో తండ్రితో గొడవ పడ్డాడు. మాట మాట పెరిగి మద్యం మత్తులో తండ్రిని తల వెనుక భాగంపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కూతురు జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. మృతుడు శంకర్ నాయక్‌కి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. తండ్రినే చంపిన కొడుకు ఉంటే ఏంది.లేకుంటే ఏంది అని చర్చించుకోవడం గమనార్హం.

## ముధోల్‌లో బీసీ సంఘాల బంద్ విజయవంతం



ముధోల్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)
బీసీ రిజర్వేషన్‌ను అమలు చేయాలని రాష్ట్ర బిసి జేఏసీ పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో బిసి సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయా పార్టీల బాధ్యులు,బిసి సంఘాల నాయకులు కలిసి శనివారం ముధోల్‌లో బంద్ నిర్వహించారు.వ్యాపారస్తులు, పాఠశాలల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు పలికారు. బంద్ తో వ్యాపార దుకాణాలు మూసివుండటంతో రోడ్డులు నిర్మానుష్యంగా కనిపించాయి. బిసి రిజర్వేషన్‌లు అమలు కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం ఐక్యవేదిక నాయకులు రోళ్ళ రమేష్, బిజేపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, బిడిసి అధ్యక్షుడు విఠల్, నాయకులు బోయిడి అనిల్, కిష్టయ్య,వంశీ, రమేష్, శ్రీనివాస్, జీవన్, నారాయణ, సాయినాథ్, దేవోజీ భూమేష్, పోతన్న యాదవ్, దశరథ్, దత్తాద్రి, సుభాష్, రావుల శ్రీనివాస్, మోహన్ యాదవ్, జిందావార్ వెంకటేష్, గణేష్, బిసి సంఘాల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



## డీజీపీని కలిసిన అరిగెల

ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)
రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డిని శనివారం డీజీపీ కార్యాలయంలో భాజపా సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో బెల్లంపల్లి అడిషనల్ ఎస్పీగా పనిచేసిన సమయంలో ఇద్దరి మధ్య స్నేహ సంబంధం,అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. జిల్లాలో నెలకొన్న శాంతి భద్రతల సమస్యలను దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంట ప్రముఖ పారిశ్రామికవేత్త నక్క ఉమేష్ యాదవ్ ఉన్నారు.

## జిన్నింగ్ ఫ్యాక్టరీలను
## పరిశీలించిన అధికారులు



బోథ్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)
బోథ్ నియోజకవర్గ కేంద్రంలో త్వరలో చేపట్టనున్న పత్తి కొనుగోళ్ల కొరకు కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం తహసిల్దార్ సుభాష్ చంద్ర, మండల వ్యవసాయ అధికారి రవితేజ, మార్కెట్ సెక్రటరీ విట్టల్ లు పత్తి కొనుగోళ్లకు అనుకూలంగా ఉన్న బోథ్ లోని పలు ప్రైవేటు జిన్నింగ్ ఫ్యాక్టరీలను పరిశీలించారు. స్వప్న జిన్నింగ్, రాఘవేంద్ర జిన్నింగ్, సాయి దత్త జిన్నింగ్ ఫ్యాక్టరీలను వాటిలో గల సౌకర్యాలపై ఆరా తీశారు. త్వరలో చేపట్టబోయే పత్తి కొనుగోళ్ల సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సంబంధిత యాజమాన్యాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా జిన్నింగ్ ఫ్యాక్టరీల యజమానులు రైతులు పాల్గొన్నారు.


## బీసీ సంఘాల బంద్ విజయవంతం

కాగజ్‌నగర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)
రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శనివారం పట్టణంలో వ్యాపార, వాణిజ్య సంస్థలతోపాటు ప్రైవేటు సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలో బంద్ విజయవంతం అయ్యేలా అన్ని పార్టీల నాయకులు ప్రచారం నిర్వహించారు. బీసీ సంఘాల బంద్‌కు తమ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్, బిజెపి,బీఆర్ఎస్, సిపిఐ, ఎంఐఎం పార్టీల నాయకులు వ్యాపారస్తులు ప్రధాన రోడ్డుపై నినాదాలు చేస్తూ రాస్తారోకో చేపట్టారు.

# బందికు మద్దతు ప్రకటించిన మంత్రి వివేక్

**కదం తొక్కిన బడుగు నాయకులు**

**బంద్‌లో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి**



**మందమర్రి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్తంగా పిలుపు పట్టణంలో శనివారం విజయవంతం అయింది. వర్తక వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. పెట్రోల్ బంకులు, బ్యాంకులు బందులో పాల్గొనగా విద్యాసంస్థలు ముందస్తుగా సెలవులు ప్రకటించాయి. బంద్ సందర్భంగా జనజీవనం పూర్తిగా స్తంభించి పోయింది. ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ప్రైవేట్ వాహనాలు బంద్‌కు మద్దతు ప్రకటించడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంద్ ను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**బంద్‌కు మంత్రి మద్దతు...**
రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపుకు రాష్ట్ర కార్మిక, గనుల శాఖా మంత్రి వివేక్ వెంకటస్వామి మద్దతు ప్రకటించారు. పట్టణంలోనీ మార్కెట్ ఏరియాలో బంద్ ను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు బంద్‌లో పాల్గొన్నాయన్నారు. రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం, రాహుల్ గాంధీ, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేయగా బీసీ రిజర్వేషన్లు క్రెడిట్ మొత్తం కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీకి వస్తుందని దురుద్దేశంతో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు అడ్డు తగులుతున్నాయని ఆయన ఆరోపించారు. వెంటనే రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అమలు చేసేలా బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



## బోదకాలు వ్యాధిపై ఇంటింటి సర్వే

**మందమర్రి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో బోదకాలు వ్యాధిపై ఇంటింటా సర్వే నిర్వహించారు. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు డాక్టర్ శరత్, డాక్టర్ రమేష్‌ల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టి పలువురికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ బోదకాల వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ, జ్యోతి, ఎఎన్ఎం గ్లోరీ, ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవాధ్యక్షులు ఈద లింగయ్య, ఆశ వర్కర్ సుజాత, గ్రామస్తులు పెంచాల రామయ్య, దుర్గం లింగయ్య, ముప్పిడి మహేందర్, లింగంపల్లి బానేష్ లు పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్‌లో పతకాలు సాధించిన సింగరేణి కార్మికులు




**బెల్లంపల్లి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఈనెల 14 నుండి 16 వరకు జరిగిన కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి కార్మికులు పతకాలు సాధించారు. 75 కిలోల విభాగంలో జనగామ మొగిలి రజత పతకం సాధించగా, పెసరి అర్జున్ 70 కిలోల విభాగంలో కంచు పతకం సాధించారు. వీరు పతకాలు సాధించడంతో బెల్లంపల్లి స్కై జిమ్ నిర్వాహకులు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## సీసీఐకి పత్తిని విక్రయించే విధానంపై రైతులకు అవగాహన

**బెల్లంపల్లి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలంలోని అంకుశం, దుగినపల్లి, రంగపేట గ్రామాల రైతులకు సీసీఐకి పత్తి విక్రయించే కొత్త విధానంపై వ్యవసాయ అధికారులు శనివారం అవగాహన కల్పించారు. అంకుశం గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ఏఈఓ తిరుపతి, దుగ్నపల్లి, రంగపేట గ్రామాల్లో ఏడిఏ రాజ నరేందర్, ఏవో ప్రేమ్ కుమార్, ఏఈఓ శ్రీనివాస్ తో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. ప్లే స్టోర్ ద్వారా ఇన్స్టాల్ చేసుకుని స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. పట్టా పాస్బుక్ కలిగిన రైతుల వివరాలు ఆన్లైన్లో పంట నమోదు చేసి ఉందన్నారు. రైతుల కేవలం పత్తి అమ్మడానికి స్లాట్ బుక్కు చేసుకుంటే సరిపోతుందని తెలిపారు. కౌలు రైతులు స్లాట్ బుక్ చేసిన వెంటనే పట్టాదారునికి ఓటిపి వెళ్తుందని, ఓటిపి చెబితే ఏఈఓ లు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. తరువాత కౌలు రైతు తనకు తానుగా స్లాట్ బుక్ చేసుకుని పత్తి పంటను సీసీఐకి అమ్ముకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు అందుబాటులో ఉన్న వ్యవసాయ శాఖ ఏఈఓ లను సంప్రదించాలని కోరారు.



# పర్మనెంట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ చొప్పదండి శ్రీనివాస్

**బెల్లంపల్లి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సీనియర్ న్యాయవాది, చొప్పదండి శ్రీనివాస్ పర్మనెంట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నియామక ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏజీపీ గా నియమితులైన చొప్పదండి శ్రీనివాసును బెల్లంపల్లి న్యాయమూర్తి ముఖేష్, సీనియర్ న్యాయవాదులు గోపి కిషన్ సింగ్ ఠాగూర్, ఎల్ రాము, చిప్ప మనోహర్, కే బాలకృష్ణ, బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అంకం శివకుమార్ జనరల్ సెక్రెటరీ చేను రవికుమార్, న్యాయవాదులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి జే ముఖేష్ మాట్లాడుతూ ఏజీపీ గా నియమితులైన చొప్పదండి శ్రీనివాసును అభినందించారు. న్యాయవాద వృత్తిలో ఏజీపీ బాధ్యత అనేది అత్యంత గురుతరమైనదన న్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ఏజీపీదీ కీలకమైన బాధ్యత నన్నారు. ప్రభుత్వం అప్పగించిన ఏజీపీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాల ని సూచించారు. ఏజీపీగా చొప్పదండి శ్రీనివాస్ నియామకం పట్ల పట్టణ ప్రముఖులు, బంధుమిత్రులు, స్నేహితులు హర్షం ప్రకటించారు.





## బంద్‌కు దళిత సేన మద్దతు

**మందమర్రి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపుకు దళిత సేన ఎమ్మార్పీఎస్‌లు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. శనివారం పట్టణంలో నిర్వహించిన బందులో దళిత సేన నాయకులు, దళితరత్న తుంగపిండి రాజేష్ కుమార్ పాల్గొని బంద్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 42 % రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో జారీ చేసిందని, దీనిని జీర్ణించుకోలేని బిజెపి బీఆర్ఎస్ పార్టీలు కావాలనే రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బిసి రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ జన్మదిన వేడుకలు

**మందమర్రి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
చెన్నూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ జన్మదిన వేడుకలు శనివారం చెన్నూరు, మందమర్రి పట్టణాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో చెన్నూర్ పట్టణం లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని దర్గాలో కార్యకర్తలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సాయి అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న ప్రసాదం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**మందమర్రిలో..**
పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ సార్ చౌరస్తాలో పెద్దపల్లి మాజీ ఎంపీ, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.





## బీసీ రిజర్వేషన్లపై అసలు దోషి బీజేపీయే

**ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న అసలు దోషి బీజేపీ అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్ అన్నారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన తెలిపారు. బీసీలు 56% ఉన్నారని కులగణనలో తేలినప్పటికీ, 42% రిజర్వేషన్లకు కేంద్రం రాజ్యాంగ సవరణ చేయకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేంద్రం 9వ షెడ్యూల్లో చేర్చే బాధ్యత నుంచి తప్పించుకుంటూ న్యాయస్థానాలపై మోపడం అన్యాయం అని అన్నారు. బీసీల ఓట్లతో గెలిచిన బీజేపీ ప్రజాప్రతినిధులు రాజ్యాంగ సవరణకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ద్వంద్వ వైఖరిని తెలంగాణ ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కార్తీక్, టి. ఆనంద్, మాలాశ్రీ, రాజేందర్, నాయకులు, తిరుపతి, నిఖిల్, రాజ్‌కుమార్, నైతం రాజు, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

**మందమర్రి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
మండలంలోని తిమ్మాపూర్ లోని గ్రీన్ వుడ్ సిబిఎస్ఇ పాఠశాలలో శనివారం ముందస్తు దీపావళి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు ముగ్గులు వేసి, దీపాలను అలంకారించి,లక్ష్మీ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు టపాసులు కాల్చి, సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ చంద్రమోహన్ మాట్లాడుతూ ,విద్యార్థులలో సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడానికి దీపావళి పండుగ సంబరాలు నిర్వహించామని తెలిపారు. దీపావళి



పండుగ సంబరాల్లో బాణాసంచాలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీపావళి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ నరకాసురుడు అనే రాక్షసుడు వధించబడిన సందర్భంగా ఆనందంతో ప్రజలు ఈ పండుగను జరుపుకుంటారని వివరించారు. లక్ష్మీదేవిని పూజించి, ఇంటిని ముఖ్యంగా ప్రవేశ ద్వారాలను రంగురంగుల ముగ్గులు, దీపాలతో అలంకరిస్తారని, బాణసంచా కాల్చి, సంబరాలు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ భరద్వాజ నాయుడు, ఏజియం పవన్ కుమార్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇండ్లు లేని పేదలకే ఇందిరమ్మ ఇండ్లు

**బెల్లంపల్లి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
ఇండ్లు లేని నిరుపేదలకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు టేకులబస్తీ ఇందిరమ్మ కమిటీ ఇంచార్జి కన్నూరి వెంకటేష్ తెలిపారు. శుక్రవారం వార్డు లో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేదలను గుర్తించి 19 మందికి ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నుండి మంజూరు చేయించారన్నారు. మిగతా అర్హులకు రెండోవిడతలో ఇళ్ళు మంజూరవుతాయన్నారు.

## బెల్లంపల్లిలో బంద్ విజయవంతం



**బెల్లంపల్లి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శనివారం బెల్లంపల్లి పట్టణంలో వ్యాపార, వాణిజ్య సంస్థలతోపాటు ప్రైవేటు సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలో బంద్ విజయవంతం అయ్యేలా అన్ని పార్టీల నాయకులు ప్రచారం నిర్వహించారు. బీసీ సంఘాల బంద్కు తమ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ, బిజెపి పార్టీల నాయకులు బెల్లంపల్లిలో వ్యాపారస్తులు బంద్ నిర్వహించాలని ప్రధాన రోడ్డుపై నినాదాలు చేస్తూ రాస్తారోకో చేపట్టారు.

## కుభీర్‌లో బీసీ బంద్ ర్యాలీ

**కుభీర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండల కేంద్రంలో బీసీ వర్గాల హక్కుల సాధన కోసం బీసీ బంద్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నిల అనిల్, మోహిఉద్దీన్ మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున ఏషాల దత్తాత్రి, బోయిడి అభిషేక్, కందుర్ కనకయ్య నేతృత్వంలో కార్యకర్తలు భారీగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగి, బీసీ వర్గాలకు న్యాయం చేయాలని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బందికి మద్దతు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ బీసీ వర్గాల సంక్షేమం కోసం రాజకీయ భేదాలు పక్కనబెట్టి అందరూ కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. బీసీ బంద్ కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది.



## మురిమడుగు గ్రామంలో బోదకాలు సర్వే

**జన్నారం, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
2030 నాటికి బోదకాలు వ్యాధి లేకుండా చేయాలని బోదకాలు నియంత్రణ లక్ష్యంగా జన్నారం మండలం మురుమడుగు గ్రామంలో బోదకాలు వ్యాధి టాస్ 1 సర్వేను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాదేవి (ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కలమడుగు) కొల్లూరి కమలాకర్, పోచయ్య హెల్త్ అసిస్టెంట్ లు, సత్యం ల్యాబ్ టెక్నీషియన్ ,విశ్వాస సులోచన, ఏఎన్ఎంలు రాజేశ్వరి, భూమక్క, శైలజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## కపాస్ కిసాన్ యాప్‌పై రైతులు అవగాహన పెంచుకోవాలి



**మందమర్రి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్‌పై మండల రైతులు అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్ కోరారు. శనివారం కపాస్ కిసాన్ యాప్ పై మండలంలోని అందుగులపేట, సారంగపల్లి గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పత్తి రైతులు సీసీఐలో పత్తి అమ్మడానికి గతంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఈ కపాస్ కిసాన్ అనే యాప్ ను తీసుకురావడం జరిగిందని, ఈ యాప్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని తద్వారా ఈ యాప్ లో ఫార్మర్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్, నిజ అమ్మకము అను మూడు దశల్లో ఈ యాప్‌ను ఉపయోగించుకోవాలన్నారు. మొదటి దశ అయిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వ్యవసాయ శాఖ క్రాప్ బుకింగ్లో పంటల వివరాలు నమోదు చేయుట ద్వారా పూర్తి అయిందన్నారు. రెండో దశ అయిన స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్లే స్టోర్ ద్వారా ఈ యాప్ డౌన్లోడ్ చేసుకొని సమయము తేదీ స్లాట్ బుక్ చేసుకొని మండల పరిధిలోని రైతులకు కేటాయించబడిన సిసిఐ కేంద్రాలలో పత్తి అమ్మకము చేయవచ్చునని అవగాహన కల్పించారు. ఈ స్లాట్ బుకింగ్ సమయంలో రైతులు పట్టాదారు పాసు పుస్తకంతో లింకు ఉన్న మొబైల్ నెంబర్ కి ఓటిపి వస్తుందని, ఇట్టి ఓటిపి నమోదు చేయడం ద్వారా స్లాట్ బుక్ అవుతుందని సూచించారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకంతో లింకు ఉన్న మొబైల్ నెంబర్లలో మార్పులు చేర్పులు ఉన్నట్లయితే వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఏఈఓ లాగిన్ ఆప్ యందు మార్పులు చేర్పులకు అవకాశం ఉందని కావున ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, సైండ్ల కనకరాజు, ఆయా గ్రామాల రైతులు రాచకొండ కమలమనోహర్ రావు, ఫిరోజ్, బండి మహేందర్, కాసర్ల ప్రశాంత్, మహేందర్, గుడి మహిపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

## హెచ్ఐవి నియంత్రణలో భాగస్వామ్యం కావాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
హెచ్ ఐ వి, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా హెచ్ఐవి నియంత్రణ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారి డా. సుధాకర్ నాయక్ లతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రజలకు వ్యాధి పట్ల ఉన్న అపోహలు, అనుమానాలను తొలగించి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షను రూపుమాపేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని పరీక్షలతో పాటు హెచ్ఐవి, ఎస్ టి ఐ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. యువత హెచ్ ఐవి, ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి నియంత్రణలో భాగస్వాములై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిఎంఓ వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ నామ్ దేవ్, వైద్యాధికారులు, ఐసిటిసి కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటపూర్‌లో చోరీ

**నిర్మల్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని వెంకటాపూర్ కాలనీలో భారీ చోరీ జరిగింది. గ్రామానికి చెందిన రేణుక దేవి ఇంటికి తాళం వేసి వేరే గ్రామానికి వెళ్ళగా దొంగలు తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న 23 తులాల బంగారం అరకిలో వెండిని దోచుకెళ్లినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనస్థలాని సీఐ సందర్శించి క్లూస్ టీం నేరస్తులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## కారు అదుపుతప్పి ఐదుగురికి గాయాలు



**నిర్మల్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని కంచరుని కట్టపై శనివారం అదుపుతప్పి కారు పల్టీలు కొట్టడంతో ఐదరికి గాయాలయ్యాయి. వరంగల్ జిల్లాకు చెందిన ఐదుగురు మహారాష్ట్రలోని శిరిడి సాయిబాబాను దర్శించుకుని వరంగల్ కు వెళుతుండగా శనివారం ఉదయం ఈ ఘటన జరిగింది. వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి పల్టీలు కొట్టి చెరువు అనకట్ట చెట్లకు ఢీకొని ఆగడంతో ఐదుగురికి ప్రాణాపాయం తప్పింది. కారు చెరువులో పడి ఉంటే ఐదుగురు జల సమాధి అయ్యేవారు. స్థానికులు వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు.

## ఈజీఎస్ పనులపై ప్రజా వేదిక

**జైపూర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
జైపూర్‌లోని రైతు వేదికలో శనివారం ప్రజా వేదిక నిర్వహించారు. ఎంపీడీవో సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 2024- 25 సంవత్సరంలో మొత్తం 393 ఈజీఎస్ పనులకు గాను వేతనాలు, మెటీరియల్ క్రింద మొత్తం రూ.6,0066896లను ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎంపీవో బాపురావు,తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

నిరుపేదల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన వారు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం అధికారులు, ఐకెపి ఏపిఎంలు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, పంచాయితీల పరిధిలో ఆస్తి పన్ను వసూలు, పారిశుద్ధ్యం, వారసంత వేలం డబ్బుల వసూలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, పంచాయతీ కార్యదర్శుల హాజరు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు




కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జిల్లాలో లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లలో పనులు మొదలు పెట్టని 2 వేల 745 ఇండ్లకు సంబంధించి ఈ నెల 23వ తేదీ వరకు పనులు ప్రారంభించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి.వి.పి.జి లకు మంజూరైన ఇళ్లను త్వరగా పనులు ప్రారంభించాలని తెలిపారు. మండల సమాఖ్య నుండి లబ్ధిదారులకు కొంత రుణం అందించాలని, గ్రామపంచాయతీలో 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తిపన్నులు వసూలు చేయాలని, గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని తెలిపారు. వర్షాకాలం ముగిసినందున గ్రామాలలో రహదారులపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని, జిల్లాలోని వారసంతలను వేలంలో దక్కించుకున్న వారి నుండి వాయిదా సొమ్మును వసూలు చేసి గ్రామపంచాయతీ అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని, మరుగుదొడ్లు లేని గృహాలను గుర్తించి జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. పంచాయితీ కార్యదర్శుల హాజరుపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి. డి. వేణుగోపాల్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బంద్‌కు కాంగ్రెస్ మద్దతు

**బెజ్జూర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో శనివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ ఆదేశాల మేరకు బీసీ సంఘాల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ బద్ద ప్రక్రియలో బీసీ లకు 42% శాతం రిజర్వే షన్ల కోసం జీవో విడుదల చేసిందని బిల్లుని కేంద్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 42% శాతం రిజర్వేషన్లకు పార్లమెంట్లో బిల్లు పెట్టి చట్టంగా మార్చాలని కోరారు.

# పక్షం రోజుల్లో డీసీసీ అధ్యక్షుల ఎంపిక

## ఏఐసీసీ అబ్జర్వర్ దూత నరేష్ కుమార్



**మంచిర్యాల,అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

పక్షం రోజుల్లో డీసీసీ అధ్యక్షుల ఎంపిక ఉంటుందని ఏఐసీసీ అబ్జర్వర్ దూత నరేష్ కుమార్ తెలిపారు. సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మంచిర్యాల కేంద్రంలోని నార్తిన్ హోటల్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఏఐసీసీ అబ్జర్వర్ డాక్టర్ నరేష్ కుమార్. ఈ సందర్భంగా అబ్జర్వర్ నరేష్ మాట్లాడుతూ మంచిర్యాల డీసీసీ పదవీ కొరకు మంచిర్యాల జిల్లా నుంచి 28 మంది అప్లికేషన్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ అప్లికేషన్స్ ఇచ్చిన వారితో నేను ముఖాముఖి మాట్లాడడం జరిగిందని చెప్పారు. అనంతరం ఈ అప్లికేషనులను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి, నటరాజన్ తో సమావేశం చేసిన 15 రోజుల తరువాత మంచిర్యాల డీసీసీ అధ్యక్షులు పదవి ఖరారు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్ అడువాల జ్యోతి , పీసీసీ అబ్జర్వర్ డా, పులి అనిల్ కుమార్ , శ్రీనివాస్ గారు పీసీసీ కో ఆర్డినేటర్ మరియు జిల్లా, బ్లాక్, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గాలి కుంటూ వ్యాధి కారణంగా

# పాలు కొనడం లేదు

**తాంసి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

గాలి కుంటు వ్యాధి కారణంగానే మన దేశంలో, రాష్ట్రంలోని పాల ఉత్పత్తులను ఇతర దేశాలు కొనుగోలు చేయడం లేదని రాష్ట్ర గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల పరిశీలకులు డాక్టర్ సచిన్ దేశ్ పాండే అన్నారు. శనివారం తాంసి మండల కేంద్రంలోని పశు వైద్య శాల లో నిర్వహిస్తున్న గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని రైతులు, పశు పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.దేశంలోని పలు రాష్ట్రాలలో గాలి కుంటు వ్యాధి విస్తరించిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి రామ రావు రాథోడ్,మండల పశు వైద్య అధికారి శ్రీకాంత్,వెటర్నరీ అసిస్టెంట్ సతీష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా పర్యావరణహిత వస్తు ప్రదర్శన

**కాగజ్‌నగర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ సహకారంతో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ సౌజన్యంతో కళాశాల ఎకో క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పర్యావరణ హిత వస్తు ప్రదర్శన ఘనంగా జరిగింది. కళాశాల విద్యార్థులు పర్యావరణ అనుకూల వస్తువులతో స్వయంగా తయారు చేసిన పలు రకాల వస్తువులను ప్రదర్శించారు. మొత్తం 18 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్ హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి పర్యావరణ కాలుష్యం పెరిగిపోవడం వలన అనేక అనర్థాలు సంభవిస్తున్నాయని కాబట్టి పర్యావరణానికి హాని కలిగించని వస్తువులు ఉపయోగించి విద్యార్థులు అనేక రకాల వస్తువులు తయారు చేసి ప్రదర్శించడం వలన ప్రతీ ఒక్కరికి పర్యావరణ పట్ల



అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీదేవి మాట్లాడుతూ పర్యావరణం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని ఉద్దేశంతో ఇలాంటి వినూత్న ప్రదర్శనను కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు కళాశాల ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ వి దేవేందర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించని వస్తువులను ఉపయోగించి వివిధ రకాలైనటువంటి ఉత్పత్తులు ఇక్కడ ప్రదర్శించడం ద్వారా విద్యార్థులతో పాటు ప్రజలకు కూడా పర్యావరణం పట్ల అవగాహన కల్పించే కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి అనేక రకాల ఆరోగ్యకరమైన తినుబండారాలతో పాటు పరిసరాలలో లభించే వస్తువులను సేకరించి నూతన ఉత్పత్తులను తయారు చేసి ప్రదర్శించడం పలువురిని ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనను ప్రభుత్వ జూనియర్ కళాశాల, నవోదయ అధ్యాపకులు, విద్యార్థులు సైతం సందర్శించి విద్యార్థులు తయారు చేసిన పలు రకాల వస్తువులను కొనుగోలు చేసి విద్యార్థుల కృషిని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. డి లక్ష్మీనరసింహం కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డి జనార్దన్, అధ్యాపకులు ఎం రాజేశ్వర్, బి వెంకటేశం, ఎస్ వెంకటేశ్వర్లు టి, దత్తాత్రేయ రోజ్ మేరీ,కృష్ణవేణి డాక్టర్ టేమాజీ పాల్గొన్నారు.

# 25 ఆవుల పట్టివేత



**ఆదిలాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

భోరజ్ మండలంలోని చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది శనివారం తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తున్న 25 ఆవులు పట్టుబడగా పోలీస్ సిబ్బందికి సమాచారం అందజేశారు. ఈ మేరకు ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై గౌతమ్ ప్రకారం.. ఆవులను సంరక్షణ నిమిత్తం ఇచ్చోడలోని గోశాలకు తరలించినట్లు వెల్లడించారు. సంబంధిత డ్రైవర్ గురురవాల్ సింగ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్న వ్యాపారస్తులు



**ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు కుమురం భీం ఆసిఫాబాద్ ప్రశాంతంగా జరుగుతుంది.వ్యాపార సంస్థల యజమాన్యాలు బందులో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితం అయ్యాయి.దీపావళి పండుగ నేపథ్యంలో బీసీ బందు పిలుపు ఇచ్చినప్పటికీ వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొనడం హర్షించ విషయం. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం వారసంత కావడంతో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు వివిధ పనులపై ఇక్కడికి వచ్చి నిత్యావసర సరుకులు, పలు సామాగ్రిని కొనుగోలు చేస్తుంటారు. బంద్ ఉండడంతో ప్రజలు కొంత ఇబ్బందులకు ఎదుర్కొన్నారు. బంద్‌ను బీసీ జేఏసీ నాయకులు పర్యవేక్షిస్తున్నారు.బీసీ జేఏసీ చైర్మన్ రూప్ నాథ్ రమేష్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గాధవేని మల్లేష్,మాజీ ఎంపీపీ బొమ్మన బాలేశ్వర్ గౌడ్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీర శ్యామ్ నాయక్, ఎమ్మార్పీఎస్ జాతీయ



ఉపాధ్యక్షుడు రేగుంట కేశవరావు,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుర్సా పోచయ్య,పొన్నాల నారాయణ,కుల సంఘాల నాయకులు ఆంజనేయులు, శ్రీకాంత్, జక్కయ్య, లింగయ్య, గిరి, మంగ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లను అందంగా తీర్చిదిద్దే బాధ్యత నాదే

**బోథ్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి గల రోడ్డు మార్గాలను అందంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే రోడ్డు మార్గాలకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్




**ఆదిలాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ గోదాంను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం పరిశీలించారు. ప్రతి నెలా నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ గోదాంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ వ్యవస్థ, అగ్నిమాపక పరికరాల లభ్యత, విద్యుత్ వ్యవస్థ, యంత్రాల నిల్వ విధానం తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎంలు అత్యంత భద్రతతో సంరక్షించబడాలని, గోదాం పరిసర ప్రాంతంలో అనధికారిక ప్రవేశం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యంత్రాల రికార్డులు సక్రమంగా నిర్వహిస్తూ, అవసరమైనప్పుడు సులభంగా గుర్తించగలిగే విధంగా వర్గీకరణ చేయాలని సూచించారు. అదేవిధంగా గోదాం వద్ద అగ్నిమాపక పరికరాలు సమయానికి పనిచేస్తున్నాయా, భద్రతా సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారా అనే విషయాలను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పంచాపూల, తహసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.



## సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

సీపీఆర్ చేయడంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వాసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో శనివారం సిపిఆర్‌పై డాక్టర్ కిరణ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపరింటెంట్ మాట్లాడుతూ గుండె నొప్పిగా ఉన్నప్పుడు మొదటిగా సిపిఆర్ చేయాలని తద్వారా గుండెపోటు నివారణ కు ప్రథమ చికిత్స అందించిన వాళ్లు అవుతారని తెలిపారు. సిపిఆర్ పై వైద్య సిబ్బందితో పాటు ప్రజలు కూడా పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గుండె నొప్పితో సమీపంలో ఎవరైనా బాధపడితే మొదటగా సిపిఆర్ చేయాలని సూచించారు. సిపిఆర్ పై విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కృష్ణ ,తిరుమలేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## 42% రిజర్వేషన్ అమలు చేయాలి




**ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టిన రాష్ట్ర బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఆసిఫాబాద్ బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాల వేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బద్రి సాయికుమార్ మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం కేంద్రం పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించాలన్నారు. బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను ఆపేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కులగణన సర్వే ఆధారంగా రాష్ట్రం పంపిన బిల్లును కేంద్రం పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి చిరంజీవి, తాళ్లపెల్లి దివాకర్, కొదురుపాక మహేష్, బావునే వికాస్ పాల్గొన్నారు.

## తాండూర్‌లో విజయవంతం

**తాండూర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ బీసీ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు తాండూర్ మండలంలో శనివారం నిర్వహించిన బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది. అన్ని పార్టీలు బందులో పాల్గొన్నాయి. ఉదయం నుంచే ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. అఖిలపక్ష నాయకులు, బీసీ సంఘాల నాయకులు బంద్‌ను విజయవంతం చేసేందుకు వ్యాపార, వాణిజ్య సంస్థలను మూసివేయించారు. విద్యా సంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు. చిరు వ్యాపారస్తులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కొరకు భవిష్యత్తులో చేయబోయే పోరాటాలకు ప్రజలు, ప్రజా సంఘాలు అన్ని రాజకీయ పార్టీలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలలో గమ్యస్థానాలకు చేరుకున్నారు.



# వయోవృద్ధుల సంక్షేమం కోసం న్యాయ సేవల కేంద్రం ఏర్పాటు

### సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. యువరాజా



**ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో న్యాయ సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. యువరాజా తెలిపారు. శనివారం రాజస్థాన్ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి న్యాయ సేవల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ట్రిబ్యునల్ ఎస్టాబ్లిష్ అండర్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ 2007 క్రింద వయోవృద్ధుల సంక్షేమం కోసం జిల్లాలో న్యాయ సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వయవృద్ధులు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించేందుకు ఈ కేంద్రం ద్వారా కృషి చేయడం జరుగుతుందని, ఇందు కొరకు పానెల్ న్యాయవాదిగా కుద్దు కిషోర్, పారా లీగల్ వాలంటీర్ గా సునర్కర్ లింగయ్య లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి శనివారం ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం ద్వారా సేవలు పొందవచ్చని తెలిపారు. చట్టం లోని అంశాలను వయోవృద్ధులకు వివరించడం జరుగుతుందని, అవసరమైన సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు.

# రాజ్యాధికారా సాధనకై బీసీలంతా ఏకమవ్వాలి



**బోథ్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఏకమై రాజ్యాధికారం కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి పిలుపు నిచ్చారు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు బోథ్ పట్టణంలోని వర్తక వ్యాపార సముదాయాలు స్వచ్ఛంద బంద్ పాటించాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా డెడికేషన్ కమిటీ, కులగణన, చట్టసభలు శాసనసభ, శాసనమండలిలో చర్చించి అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టుకొని రాష్ట్ర గవర్నర్ కి, రాష్ట్రపతికి పంపితే బీసీల నోటికి అందవలసిన ముద్దను కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ రాజ్యాంగ అధినేతలను, కోర్టులను ప్రభావితం చేసి నేలపాలు చేస్తుందని, తక్షణమే బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు దేశ ప్రధానిపై ఒత్తిడి తీసుకువచ్చి, అన్ని బీసీ సంఘాలను, అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గోర్ల రాజు, మాజీ వైస్ ఎంపీపీ లింబాజీ,మాజీ ఎంపీటీసీ షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, కుర్మే మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్రహార్, ఆత్మ డైరెక్టర్ కొట్టాల గంగారెడ్డి, గడ్డల నారాయణ, రహీం, అబూద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్, మెరుగు భోజన్న, అనిల్ అప్ప, నరసింహదాసు, రవి, అమేర్, యూసుఫ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఉమేష్, ప్రధాన కార్యదర్శి దేవిదాస్, కౌన్సర్ తదితరులు పాల్గొన్నారు.



## అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**నార్నూర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యాలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల జేవీసీ జిల్లా అధ్యక్షుడు మానే సంతోష్ డిమాండ్ చేశారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా పని చేస్తున్న ఓం ప్రకాష్ అనే వ్యక్తి బాబాసాహెబ్ ను అవమానపరిచేలా మాట్లాడారని అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల జేవీసీ కో కన్వీనర్ రాందాస్ జాదవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అరికె దశరథ్, దళిత హక్కుల మండల కో కన్వీనర్ విలాస్ పాల్గొన్నారు.

## యువత సన్మార్గంలో నడిచి ఆదర్శంగా నిలువాలి

**కాసిపేట, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నాయకపుగూడెం గ్రామ యువకులకు మాజీ సర్పంచ్ వేముల కృష్ణ వాలీబాల్ కిట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు వెళ్లకుండా మంచి మార్గంలో వెళుతూ క్రీడల మీద ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడల మీద నైపుణ్యం పెంచుకొని ఉన్నత స్థాయి కి వెళ్లాలని కోరారు. గ్రామాభివృద్ధికి యువత కృషి చేయాలని పేర్కొన్నారు. వివిధ అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కనుకుల రాకేష్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ చెంది నవీన్ కుమార్, ఇనుముల రవి, లవుడం మహేష్, సోమని రాజాం, ఎల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ జేఏసీ బంద్ ప్రశాంతం

- డిపోకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- జిల్లా కేంద్రంలో బీసీ నాయకుల రాస్తారోకో



**ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్ట భద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపులో బాగంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ బంద్ సంపూర్ణంగా ప్రశాంతంగా జరిగింది. బీసీ జేఏసీ ఛైర్మన్ రూప్‌నార్ రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలో రెండు రోజుల నుంచి ప్రతి సంఘాల నాయకులను కలిసి బంద్‌కు సహకరించాలని కొరగా స్వచ్ఛందంగా వ్యాపార, వాణిజ్య సముదాయలను మూసి వేసి వ్యాపారులు బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. బంద్ నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. బస్టాండు ఎదుట బీసీ సంఘం నాయకులు బస్సులు బయటికి వెళ్లనీయకుండా రాస్తారోకో నిర్వహించారు. దీంతో మధ్యాహ్నం వరకు డిపో నుంచి ఒక్క బస్సు కూడ బయటకు వెళ్లలేదు. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లె ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై చట్ట భద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల నాయకులు అంబేద్కర్‌చౌక్ ఎదుట ధర్నా రాస్తారొకో చేపట్టారు. అలాగే సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో బంద్‌కు మద్దతు తెలిపి పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకొకుండా సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల, అయా పార్టీల నాయకులు శ్యాంనాయక్, బాలేశ్వర్‌గౌడ్, గాదవేణి మల్లేష్, మంగ, ప్రణయ్, జీవన్, ఆలీబీన్ ఆహ్మద్, బద్రీ సాయి, చిరంజీవి, దినకర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్ :** బీసీ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ శనివారం కాగజ్‌నగర్ పట్టణంలో విజయవంతం అయింది. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తుమ్మ రమేశ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బంద్‌కు బీఆర్ఎస్, బీజేపీ, ఎమ్మార్పీఎస్, సీపీఎం, సీపీఐ నాయకులు, సీనియర్ సిటిజన్, వ్యాపారులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ శ్రీనివాస్, నాయకుల దస్తగిరి, శ్యాంరావు, సత్యనారాయణ, వెంకటేష్, రమేష్, తిరుపతి, నాగేశ్వర్‌రావు, రమణయ్య, షబ్బీర్ హుస్సేన్, మల్లయ్య, మెహరాజ్, మల్లేష్, శ్రీనివాస్, మనోహర్, శ్రీనివాస్‌గౌడ్, శంకర్, విజయ్‌సింగ్, ఇస్తారు, తదితరులు పాల్గొన్నారు.

**చింతలమానేపల్లి :** బీసీలు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ శనివారం చింతలమానేపల్లి మండలంలో విజయవంతం అయింది. మండలంలోని వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు బంద్ పాటించాయి. బీసీ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో దుకాణాలను మూసి వేయించారు. దీంతో మండలంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటన చోటు చేసుకోకుండా చూశారు.

**దహెగాం :** బీసీలు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్‌లో భాగంగా శనివారం దహెగాం మండలంలో బంద్ ప్రశాంతంగా విజయవంతం అయింది. మండలంలోని వాణిజ్య సముదాయాలు, పాఠశాలలను బీసీ సంఘాల ఆధ్వర్యంలో మూసి వేయించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా సీఐ కుమారస్వామి, చర్యలు చేపట్టారు.

**పెంచికలపేట :** బీసీలు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ పెంచికలపేట మండలంలో విజయవంతం అయింది. శనివారం మండలంలోని వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు బంద్ పాటించాయి. బీసీ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో దుకాణాలను మూసి వేయించారు. దీంతో మండలంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎస్సై అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటన చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

**తిర్యాణి :** బీసీలు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ తిర్యాణి మండలంలో విజయవంతం అయింది. మండలంలోని వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు బంద్ పాటించాయి. బీసీ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో దుకాణాలను మూసి వేయించారు. ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటన చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

**బెజ్జూరు :** బీసీలు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ చింతల మానేపల్లి మం డలంలో విజయవంతం అయింది. మండలంలోని వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు బంద్ పాటించాయి. బీసీ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో దుకాణాలను మూసి వేయించారు. ఎస్సై సర్తాజ్ పాషా ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటన చోటు చేసుకోకుండా చూశారు.

**రెబ్బెన :** మండలంలోని అన్ని గ్రామాల్లో దుకాణాలను స్వచ్ఛందంగా బంద్ చేశారు. బంద్‌కు కాంగ్రెస్ నాయకుల మద్దతు తెలిపి రెబ్బెన నుంచి గోలేటి టౌన్ షిప్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలు, వ్యాపార సముదాయాలు మూసి వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, దేవాజీ, సోమశేఖర్, గంటుమేర, కార్తీక్, మురళీ, మధునయ్య, కిషన్‌గౌడ్, రవీందర్, సాయి, సంజీవ్, సాయి, సుబ్బారావు, తిరుపతి, జాహిర్ బాబా, నాగేష్, కె.నాగేష్, శంకరన్న, మహేష్, సంతోష్, బాబు, రవీందర్, కూశన్న, రాజన్న, మల్లేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**వాంకిడి :** బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం వాంకిడి



మండలంలో బంద్ విజయవంతమైంది. ఉదయం నుంచే మండలంలో వ్యాపార సంస్థలు, పాఠశాలలు బంద్ పాటించాయి. బీఆర్ఎస్ నాయకులు నాయకులు మద్దతు పలికారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అజయ్‌కుమార్, తుకారాం, సుధాకర్, దీపక్, జయరాం పాల్గొన్నారు.

**కెరమెరి :** మండలంలో బంద్ విజయవంతం అయింది. ఉదయం నుండే మండలంలో వ్యాపార సంస్థలు, పాఠశాలలు బంద పాటించాయి. బంద్‌కు కాంగ్రెస్, బీజేపీ, మాలి సంఘం నాయకులు మద్దతు తెలిపారు. పోలీసు స్టేషన్ నుంచి నార్‌పల్లి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునీర్ అహ్మద్, వెంకటి నాయక్, శ్రీనివాస్, సుభాష్, తిరుపతి, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**సిర్పూర్(టి):** మండలంలో బంద్ విజయవంతం అయింది. మండలంలోని వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు బంద్ పాటించాయి. బీసీ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో దుకాణాలను మూసి వేయించారు. దీంతో మండలంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎస్సై ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటన చోటు చేసుకోకుండా చూశారు.

**కౌటాల:** బీసీలు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ శనివారం కౌటాల మండ లంలో విజయవంతం అయింది. మండలంలోని వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు బంద్ పాటించాయి. బీసీ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో దుకాణాలను మూసి వేయించారు. దీంతో మండలంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎస్సై ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటన చోటు చేసుకోకుండా చూశారు.

# కేంద్రం ఆర్టికల్ 9తో రిజర్వేషన్‌లు అమలు చేయాలి




**మందమర్రి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ రెండు ఒక్కటేనని చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ల విషయంపై ఎందుకు మాట్లాడడం లేదని జవాబు చెప్పాలని రాష్ట్ర కార్మిక ఉపాధికల్పన గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రా ష్ట్రంలో తమ ప్రభుత్వం 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కట్టుబడి ఉందన్నారు. శనివారం మందమర్రిలో బీసీ సంఘాలు నిర్వహించిన ర్యాలీకి ఆయన హాజరయ్యారు. ముందుగా ఆయన మార్కెట్ సెంటర్‌లో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాలులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను మొదటి నుంచి వ్యతిరేకిస్తుంది బీఆర్ఎస్ పార్టీ అని ఈ విషయాన్ని బీసీలంతా గమనించాలన్నారు. మొదట అసెంబ్లీలో ఏకగ్రీవంగా రిజర్వేషన్ల కోసం ఆమోదించిన ఏకైక ప్రభుత్వం తమ ప్రభుత్వమే అని తెలిపారు. దీనికి సంబంధించి గవర్నర్ ఆమోద ముద్ర వేయకుండా నిలిపి వేశారని పేర్కొన్నారు. కోర్టులు కూడా రిజర్వేషన్లను వ్యతిరేకించడం విచారకరమన్నారు. అంతేగాకుండా తమిళనాడు ప్రభుత్వం ఆర్టికల్ 9ని అనుసరించి రిజర్వేషన్లను అమలు చేసిందన్నారు. అదే తరహాలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించిన బీసీ బిల్లును ఆమోదం తెలిపితే బాగుంటుందన్నారు. కానీ తమ ప్రభుత్వానికి ఎక్కడ ఈ రిజర్వేషన్లను అమలు చేస్తే తమ ప్రభుత్వా నికి ఆదరణ పెరుగుతుందోనని కేంద్రం ముందుకు రావడం లేదన్నారు. ఈ బందుతోనైన కేంద్రం కల్లు తెరవాలన్నారు. ఈ రిజర్వేషన్లను ఆమోదించడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అనంతరం మార్కెట్ సెంటర్ నుంచి ర్యాలీ దుకాణ సముదాయాల మీదుగా కోల్ బెల్ట్ రోడ్డు వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బీసీ పట్టణ జిల్లా నాయకులు చకినాల శంకర్, పోలు శ్రీనివాస్, బి.సదానందం,సతీష్, కిరణ్, శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాని అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**శ్రీరాంపూర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిాస్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ పిలుపుమేరకు శ్రీరాంపూర్‌లోని అన్ని గనులు, విభాగాలలో బాధ్యులకు వినతిపత్రాలు అందించారు. ముఖ్య అతిథులుగా నాయకులు ముష్కె సమ్మయ్య, పెట్టం లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో రిజర్వేషన్లపై రాష్ట్ర బంద్ నిర్వహించడం బీసీ సమాజం ఒక్కటైందనడానికి సంకేతమన్నారు. పాలక ప్రభుత్వాలు రిజర్వేషన్లు ప్రకటించకపోవడంతో చట్టసభల్లో బీసీలు అనుకున్న మేరకు లేరని, వారికి రావాల్సిన ఉద్యోగాలు, సంక్షేమం రావడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే 9వ షెడ్యూల్‌లో బీసీ బిల్లును చేర్చి వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీసీల రిజర్వేషన్ల అమలుకు కుంటిసాకులు చెప్పవద్దని, తాము తలుచుకుంటే ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోతాయని హెచ్చరించారు. ఏరియా స్థాయిలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శులు బరపటి మారుతి, బద్రి బుచ్చయ్య, నాయకులు రాచర్ల చంద్రమోహన్, రఘురాం, కొత్తపెల్లి రవీందర్, రాందాస్, కుమారస్వామి పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లోనే ప్రసవం

### తల్లి, బిడ్డ క్షేమం

**ఉట్నూర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ మండలం గొట్టిగోండగూడ గ్రామానికి చెందిన అనసూయకు శనివారం పురిటి నొప్పులు రావడంతో 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సిబ్బంది ఆమెను రిమ్స్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే బిడ్డకు జన్మనిచ్చినట్లు ఈఎంటీ అజ్మీరా ప్రవీణ్ కుమార్ తెలిపారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వారిని ఆస్పత్రికి చేర్చినట్లు పైలట్ రాజేందర్ తెలిపారు.

## 380 గంజాయి మొక్కలు పట్టివేత

**వాంకిడి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
గంజాయి మొక్కలను పెంచవద్దని పోలీసులు, ప్రభుత్వ అధికారులు పదే పదే సూచిస్తున్నప్పటికీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతులు మాత్రం పంట చేనులో ఎక్కడో ఒక చోట గంజాయిని సాగు చేస్తూనే ఉన్నారు. తాజాగా 380 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని చిచ్ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చిచ్‌పల్లి గ్రామంలో గంజాయి సాగుచేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో సోదాలు నిర్వహించగా.. మాడావి నాగేష్ పత్తి పంటతో పాటు గంజాయి మొక్కలను కూడా పెంచుతున్నాడు. దాదాపు 380 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి. వీటిని స్వాధీనం చేసుకొని నాగేష్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై వెల్లడించారు.





## 'థామ' సినిమా కోసం మేకర్స్ స్పెషల్ ప్లానింగ్...

మడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో వచ్చే కొత్త సినిమా 'థామ' ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి క్రేజ్ సంపాదించుకుంటోంది. ఈ చిత్రంలో ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్న ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. అక్టోబర్ 21, 2025న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీలో కూడా విడుదల కానుంది. తాజా సమాచారం ప్రకారం, మేకర్స్ ఈ సినిమాకు విడుదల రోజుకి ముందే పేడ్ ప్రివ్యూలు ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ వెబ్‌సైట్ పింక్‌విల్లా ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం, అక్టోబర్ 20న దేశవ్యాప్తంగా ఉన్న పెద్ద పెద్ద మల్టీప్లెక్స్‌లలో ఈ ప్రివ్యూలు నిర్వహించనున్నారు. ఇలా విడుదలకు ముందే సినిమా చూసే అవకాశం కల్పించడం ద్వారా ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరుగుతుందని, ముఖ్యంగా 'స్త్రీ 2' సినిమా ప్రీమియర్లకు వచ్చిన రెస్పాన్స్ 'థామ' సినిమాకి కూడా వస్తుందని నిర్మాతలు భావిస్తున్నారు. ప్రేక్షకులు సినిమాకి పాజిటివ్ టాక్ ఇస్తే మొదటి రోజే మంచి వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. ఈ సినిమాలో ఆయుష్మాన్, రష్మికలతో పాటు నవాజుద్దీన్ సిద్దిఖీ, పరేష్ రావల్ వంటి ప్రముఖ నటులు నటిస్తున్నారు. ఇక హైలైట్ విషయమైతే, వరుణ్ ధవన్ తన 'భేడియా' పాత్రలో స్పెషల్ కెమియోలో కనిపించనున్నాడు. దీంతో సినిమాపై ఇంట్రస్ట్ ఇంకా పెరిగింది. మొత్తానికి, 'థామ' సినిమాపై మంచి బజ్ నడుస్తోంది. మేకర్స్ ప్లాన్ చేస్తున్న పేడ్ ప్రివ్యూలు సక్సెస్ అయితే, సినిమా విడుదలకు ముందే మంచి వసూళ్లను రాబట్టే అవకాశం ఉంది. కథ, కామెడీ, హారర్ లాంటి అంశాలతో ప్రేక్షకులను అలరిస్తుందా లేదా అన్నది అక్టోబర్ 21న తెలుస్తుంది.

## ప్రభాస్ బర్త్ డేకు.. పవన్ కళ్యాణ్ అదిరిపోయే ట్రీట్..!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన బ్లాక్‌బస్టర్ యాక్షన్ మూవీ 'OG' థియేటర్లలో దుమ్మురేపి ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సుజీత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం అక్టోబర్ 23, 2025 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇటీవలే థియేటర్లలో విడుదలైన OG, తొలి రోజు నుంచే భారీ రెస్పాన్స్‌తో దూసుకెళ్లింది. విడుదలైన 28 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 310 కోట్లకి పైగా వసూళ్లు సాధించి, మరోసారి పవన్ కళ్యాణ్ స్టామినాను చాటిచెప్పింది. మొదటి రోజు కలెక్షన్లే రూ. 154 కోట్లు రావడం విశేషం. ఈ సినిమాను DVV ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై దానయ్య DVV నిర్మించారు. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్‌గా ఓ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. అలాగే నేహా శెట్టి, ప్రకాశ్ రాజ్, శ్రీయా రెడ్డి, అర్జున్ దాస్, హరీష్ ఉత్తమన్, సుదేవ్ నాయర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. సినిమాలో పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీర పాత్ర చాలా గంభీరంగా, పవర్ ఫుల్ గా ఉండటంతో అభిమానులు ఫిదా అయ్యారు. సుజీత్ స్టైలిష్ డైరెక్షన్, గ్రాండ్ యాక్షన్ ఎపిసోడ్స్, పవన్ డైలాగ్ డెలివరీ సినిమాను హైలైట్ చేసాయి. కథనంలోని థ్రిల్, ఎమోషన్ కలిసి ప్రేక్షకులను మళ్లీ మళ్లీ చూడాలనిపించేలా చేసింది.నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే ఈ సినిమాకు భారీ డీల్ కట్టబెట్టింది. ఇప్పుడు అదే క్రేజ్‌ను ఓటీటీ లోనూ కొనసాగించేందుకు సిద్ధమైంది OG. తెలుగు తో పాటు తమిళ్, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా OG స్ట్రీమింగ్ కానుంది. థియేటర్‌లో మిస్ అయినవారు లేదా మళ్లీ చూడాలనుకునేవారికి ఇది గోల్డెన్ ఛాన్స్. ఇక డేట్ వచ్చేసి అక్టోబర్ 23 నుంచి పవన్ కళ్యాణ్ OG మాస్ మ్యానియా ఓటీటీ తలుపుల తెరవనుంది.





## నేనేమీ పర్ఫెక్ట్ కాదు


సౌత్ స్టార్ హీరోయిన్ సమంత వివిధ రీజన్స్ తో ఈ మధ్య ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. మయోసైటిస్ కారణంగా సినిమాల నుంచి కాస్త బ్రేక్ తీసుకున్న సమంత, దాన్నుంచి కోలుకుని ఇప్పుడు మళ్లీ స్క్రీన్ పై సందడి చేయడానికి రెడీ అయ్యారు. కెరీర్లో బిజీ అయ్యేందుకు ప్రయత్నిస్తూ, అందులో భాగంగానే సినిమాలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ తో బిజీ అవుతున్నారు. రీసెంట్ గా ఎన్డీ టీవీ వరల్డ్ సమ్మిట్ లో పాల్గొన్న సమంత ఆ కార్యక్రమంలో తన కెరీర్ తో పాటు పర్సనల్ విషయాల గురించి కూడా ప్రస్తావించారు. తన లైఫ్ లో జరిగిన ప్రతీది ప్రజల సమక్షంలోనే జరిగిందని చెప్పిన సమంత, హెల్త్ విషయంలో ఎంతో ఇబ్బంది పడ్డానని, అయినప్పటికీ ఆ టైమ్ లో తనపై ఎన్నో విమర్శలొచ్చాయని, సోషల్ మీడియాలో అలా ఉండటం బట్టే ఇలా జరిగిందని తీర్పులు కూడా ఇచ్చేశారని, తన లైఫ్ లో జరిగే వాటికి తనకన్నా ఆన్సర్ తెలియదని, కానీ వాటి గురించే మాట్లాడాల్సి వస్తుందని, తానేమీ పర్ఫెక్ట్ కాదని, తాను కూడా జీవితంలో తప్పులు చేసి ఉండొచ్చని, ఎదురుదెబ్బలు తిన్నానని, కానీ ఇప్పుడు బెటర్ అయ్యానని చెప్పుకొచ్చారు సమంత. ఎంత స్టార్ హీరోయిన్ అయినప్పటికీ సమంత ఇమేజ్ కు ఓ తరహా పాత్రలే వచ్చేవి. అందుకే ఇమేజ్ మేకింగ్ కంటే సెల్ఫ్ ఛాలెంజ్ ముఖ్యమని భావించిన సమంత తన కెరీర్ ను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లే పాత్రలు చేయాలని కోరుకుని అందులో భాగంగానే పుష్పలో ఐటెం సాంగ్ చేసినట్టు చెప్పుకొచ్చారు. ఐటెం సాంగ్ చేయాలనే డెసిషన్ తన పర్సనల్ అని, తన బౌండరీస్ ఏంటో తెలుసుకోవడానికే తాను ఆ సాంగ్ ను చేశానని ఆమె పేర్కొన్నారు. తాను సెక్సీగా ఉంటానని తనకే అనిపించలేదని, అందుకే డైరెక్టర్లు కూడా తనకు బోల్డ్ క్యారెక్టర్లు ఇవ్వలేదని చెప్పిన సమంత, పుష్పలో ఐటెం సాంగ్ రూపంలో తనకు ఛాన్స్ రావడంతో దాన్ని ఛాలెంజ్ గా తీసుకుని తన లిమిట్స్ ఏంటో తెలుసుకోవాలనుకున్నానని, ఎవరూ ఊహించని విధంగా ఊ అంటావా సాంగ్ కు నేషనల్ లెవెల్ లో గుర్తింపు వచ్చిందని సమంత చెప్పారు. గత కొన్నాళ్లుగా తాను అన్నింటిని పట్టించుకోవడం మానేశానని చెప్పిన సమంత, క్రమశిక్షణ, ప్రశాంతతకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరికీ ఆశయాలు ఉండాలని, ఆ ఆశయాలకు ఓ ఉద్దేశం కూడా తోడవ్వాలని సమంత సూచించారు. కాగా సమంత ఆఖరిగా సిటాడెల్ లో కనిపించారు.

## అబ్బా.. అచ్చం బార్బీనే!



నటి అదితీ రావ్ హైదరీ మరోసారి నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించింది. 46 ఏళ్ల వయసులోనూ స్టన్నింగ్ ఫోటో షూట్ తో కుర్రకారును ఫిదా చేస్తోంది. ఈ పిక్స్ పై మీరూ ఓ లుక్కేయండి. ఖ్యూ కలర్ టాప్, ఫ్లోయింగ్ స్కర్ట్ ధరించి బార్బీలా ముస్తాబైంది. నీలి రంగు కళ్లతో పెదాలపై మెరిసే ఎరుపు రంగు లిప్‌స్టిక్ తో అదితీ లుక్ అదిరిపోయింది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. తరచు నెట్టింట గ్లామరస్ ఫోటో షూట్లతో నెటిజన్ల చూపు తిప్పేస్తుంది. బార్బీ డ్రెస్ లో అదితి ఫ్యాషన్ లుక్స్ ప్రస్తుతం నెట్టింట ఫుల్ వైరల్ అవుతున్నాయి. ఇన్ స్టాలో షేర్ చేసిన క్షణాల్లోనే వేలల్లో లైక్స్ , కామెంట్లు వచ్చాయి. గతేడాది హీరో సిద్ధార్థ్‌ను పెళ్లి చేసుకున్న అదితీ ప్రస్తుతం మ్యారిడ్ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. గతేడాది హీరో సిద్ధార్థ్ ను పెళ్లి చేసుకున్న అదితీ ప్రస్తుతం మ్యారిడ్ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే.. సినిమాలు, కమర్షియల్ యాడ్స్ తో బిజీగా ఉంది. తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం సినిమాలతో అలరించిన ఈ బ్యూటీ.. ఇప్పుడు హాలీవుడ్ ఎంట్రీకి కూడా సిద్ధమవుతోంది. ఇంగ్లీష్ లో 'Lioness' అనే సినిమా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో సమ్మోహనం, వీ, మహా సముద్రం సినిమాలతో అలరించింది అదితీ. సోషల్ మీడియాలో ఎప్పుడూ ఫుల్ యాక్టివ్ గా కనిపించే అదితికి.. ఇన్ స్టాగ్రామ్ లో 11 మిలియన్స్ పైగా ఫాలోవర్లు ఉన్నారు.

## అందంతో మెస్మరైజ్ చేస్తున్న డ్యూడ్ హీరోయిన్..



ప్రేమలు ఫేమ్ మమిత బైజు డ్యూడ్ మూవీతో నేడు థియేటర్లలో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తోంది. అయితే మమిత క్యూట్ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు అందంతో కుర్రాళ్లను మెస్మరైజ్ చేస్తుందని నెటిజన్లు అంటున్నారు. ప్రేమలు సినిమాతో యూత్‌కు ఆకట్టుకున్న మమిత బైజు, ఫస్ట్ సినిమా హిట్ కావడంతో వరుస అవకాశాలు వచ్చాయి. తాజాగా డ్యూడ్ మూవీతో థియేటర్లలోకి వచ్చిన బ్యూటీ.. క్యూట్‌గా ఉన్న ఫొటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. భలేగా ఉందని నెటిజన్ల కామెంట్స్.




**చివరి రోజు భారీ స్పందన - మద్యం టెండర్లకు బారులు తీరిన వ్యాపారులు - వెయ్యిపై దరఖాస్తులు స్వీకరణ**
**గతంతో పోల్చితే స్వల్పంగా తగ్గిన సంఖ్య - ఈ నెల 23న లక్కీడ్రా ద్వారా లబ్దిదారుల ఎంపిక**
**ముగిసిన మద్యం దుకాణాల దరఖాస్తులు - జిల్లాలో 32 దుకాణాలకు 566 దరఖాస్తులు**

**మంచిర్యాల, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
వైన్ షాపు టెండర్లకు చివరి రోజైన శనివారం దరఖాస్తు చేసేందుకు వ్యాపారుల నుంచి భారీ స్పందన లభించింది. వైన్ షాపుల టెండర్లు దాఖలుకు నోటి షికేషన్ విడుదలై సుమారు 20 రోజులకు పైగా కావస్తున్నప్పటికీ మొదట్లో దరఖాస్తు ప్రక్రియ మందకొడిగా సాగింది. దరఖాస్తు గ డువుకు ఒక రోజు ముందు కూడా ఆశించిన స్థాయిలో వ్యాపారు ల నుంచి స్పందన రాలేదు. అయితే చివరి రోజు మాత్రం భారీ సంఖ్యలో వ్యాపారులు దరఖాస్తు చేసేందుకు ముందుకు రావడం గమనార్హం. చివరి రోజు ఏకంగా వెయ్యి పై చిలుకు దరఖాస్తులు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గడువు నవంబర్ 30తో ముగియనుంది. దీంతో 2025-2027 సంవత్సరానికి గాను కొత్త లైసెన్సుల జారీకి ప్రభుత్వం గత నెల 25న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బె ల్లంపల్లి, లక్షెట్టిపేట ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో మొత్తం 73 ఏ4 మ ద్యం షాపుల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించారు.

**దరఖాస్తు రుసుం పెరిగినా తగ్గని మోజు...**
మద్యం షాపుల టెండర్లలో పాల్గొనదలిచే వ్యాపారులు గతంలో కంటే అధికంగా దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. రెండే ళ్ల కాలపరిమితితో ఒక్కో షాపునకు దరఖాస్తు చేసేందుకు రూ. 3 లక్షల నాన్ రిఫండబుల్ ఫీజును ప్రభుత్వం నిర్ణయించింది. గత మద్యం పాలసీలో దరఖాస్తు రుసుం రూ. 2 లక్షలు ఉండగా, ఈ సారి అదనంగా లక్ష రూపాయలను పెంచింది. అయినప్పటికీ మ ద్యం వ్యాపారం మోజు తగ్గలేదు. జిల్లాలో మద్యం వ్యాపారం లా భసాటిగా ఉండటం, ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించడంతో లిక్కర్ వ్యా పారుల్లో మంచి స్పందన కనిపించింది. దరఖాస్తుదారులకు లక్కీ డ్రా నిరవిజేతల కొత్త దుకాణాలకు లైసెన్స్ కాలపరిమితి డిసెం బరు 1వ తేదీ నుంచి ప్రారంభమై 2027 నవంబరు 30 వరకు అ



మలులో ఉండనుంది. డిసెంబరు ఒకటవ తేదీ నుంచే దుకాణాల్లో మద్యం విక్రయాలు జరుగనున్నాయి.


**చివరి రోజు భారీ స్పందన....**
వైన్ షాపుల టెండర్లకు దరఖాస్తు చేసుకునేందుకు శనివారంతో గడువు ముగియనుంది. సాయంత్రం ఐదు గంటల వరకే దరఖా స్తు గడువు పూర్తికాగా, అప్పటి వరకు క్యూలో ఉన్నవారిని అధికారులు అనుమతించారు. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి ఈ నెల 17 వరకు కేవలం 655 దరఖాస్తులు రాగా, చివరి రోజు పెద్ద మొత్తంలో వ్యాపారుల నుంచి స్పందన కనిపించింది. సాయంత్రం 6 గంటల వరకు ఏ కంగా మరో 889 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా శనివారం వరకు 1544 దరఖాస్తులు వచ్చాయి. కాగా గడువు ముగిసే సమయానికి మంచిర్యాల ఎక్సైజ్ శాఖ పరిధిలో 717 దరఖాస్తులు, బె ల్లంపల్లిలో 382, చెన్నూర్‌లో 211, లక్షెట్టిపేటలో 234 దరఖాస్తులు వచ్చాయి. కాగా గత మద్యం పాలసీతో పొలిస్తే దాదాపు 700పై చిలుకు దరఖాస్తులు తగ్గగా టెండర్ల రూపంలో సుమారు రూ. 21 కోట్ల ఆదాయాన్ని అబ్కారీ శాఖ కోల్పోయింది. గత మద్యం పాలసీలో గడువు ముగిసే సమ యానికి జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో మొత్తం 2242 దరఖాస్తులు రాగా, ఈ సారి పెద్ద మొత్తంలో తగ్గాయి. దరఖాస్తు ప్రక్రియ ముగియగానే, సంబంధిత వ్యాపారుల సమక్షంలో ఈ నెల 23వ తేదీన లక్కీ డ్రా నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో 2025-2027 నూతన మద్యం దుకాణాల ఏర్పాటుకు చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ గడువు శనివారంతో ముగిసింది. జిల్లాలోని 32 మద్యం దుకాణాలు ఉండగా ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో 16, కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో 16 మద్యం దుకాణాలు ఉన్నాయి. నూతన మద్యం పాలసీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 26 నుంచి మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులను స్వీకరించగా గురువారం వరకు దరఖాస్తుల దాఖలు మందకొడిగా సాగాయి. చివరి రెండు రోజులు భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. గత రెండు రోజులుగా జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ ఎక్సైజ్ కార్యాలయంలో మద్యం దుకాణాలకు టెండర్లు వేసేందుకు వ్యాపారులు పోటీ పడ్డారు. చివరి రోజు దరఖాస్తుల స్వీకరణ రాత్రి వరకు కొనసాగగా మరికొంత మంది క్యూలైన్‌లోనే ఉన్నారు. జిల్లాలోని 32 దుకాణాలకు 566 దరఖాస్తులు వచ్చాయని ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఇందులో ఆసిఫాబాద్ డివిజన్‌లోని 16 దుకాణాలకు 307, కాగజ్‌నగర్‌లోని 16 దుకాణాలకు 259 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దుకాణానికి రూ. 3 లక్షల చొప్పున రూ. 16.98 కోట్లు ఆదాయం సమకూరింది. గతంలో జిల్లాలోని 32 దుకాణాలకు 1020 దరఖాస్తులు రాగ రూ. 20.40 కోట్లు ఆదాయం సమకూరింది. గతంతో పోలిస్తే ఈసారి దరఖాస్తులు తక్కువ రాగ ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది. మద్యం టెండర్ల దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలకు పెంచడంతో ఔత్సాహికులు ముందుకు రాలేదని తెలుస్తోంది. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఈనెల 23న సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మద్యం దుకాణాలకు లక్కీ డ్రా నిర్వహించనున్నారు. డిసెంబరు 1 నుంచి కొత్త మద్యం పాలసీ అమలులోకి రానుంది.

# బీసీ జేఏసీ సంఘాల బంద్ విజయవంతం



**లక్షెట్టిపేట, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
బీసీ రిజర్వేషన్స్ కు వ్యతిరేకంగా కొందరు వ్యక్తులు బీసీల హక్కులను కాలరాసే విధంగా హైకోర్టులో పిటిషన్ వేసి స్టే వచ్చేలా చేశారని రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సంఘాల నాయకుల పిలుపుతో శనివారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా విజయవంతమైంది. శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐక్య బీసీ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 % చట్టసభల్లో సముచిత స్థానాన్ని కల్పించాలన్నారు. పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు బీసీ లకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఎంతో ముందు చూపు రాజ్యాంగంలో మెజారిటీ ప్రజలకు న్యాయం చేయాలని రిజర్వేషన్స్ కల్పిస్తే కొందరు అడ్డు పడటం అన్యాయమని వివరించారు. కాగా, పట్టణంలో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సీఐ రమణ మూర్తి, ఎస్సై సురేష్ లు బందోబస్త్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఆరీఫ్, అశోక్, బియ్యాల తిరుపతి, బీజేపీ నాయకులు ముత్తే సత్తయ్య, బీ ఆర్ ఎస్ నాయకులు పాదం శ్రీనివాస్, అంకతి రమేష్, బీసీ ప్రజాసంఘాల కన్వీనర్ కళ్యాణం రవి, కుల సంఘాల నాయకులు అంకతి కిషన్, మాజీ రైతు సమితి అధ్యక్షులు చుంచు తిరుపతి, అంబేద్కర్ సంఘం నాయకులు చిప్పకుర్తి నారాయణ, తొగరి రాజు, మాలం చిన్నయ్య, పెద్ద మొత్తంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.





## 9 నెలల గర్భిణిని నరికి చంపిన మామ
### దహేగాం మండలంలో దారుణం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. దహేగాం మండలం గెర్రె గ్రామంలో ఓ నిండు గర్భిణిని మామ అత్యంత కిరాతకంగా నరికి చంపాడు. గెర్రె గ్రామానికి చెందిన సత్తయ్య కుమారుడు శేఖర్.. ఏడాది క్రితం రాణి అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో ఇరు కుటుంబాల మధ్య కలహాలు చోటు చేసుకున్నాయి. ఆమె గర్భం దాల్చిన తర్వాత పుట్టింటికి వెళ్లిపోయింది. అయినా కూడా ఆమెపై మామ సత్తయ్య పగ పెంచుకున్నాడు. దీంతో రాణి ఇంట్లో ఎవరూ లేరని తెలుసుకున్న సత్తయ్య.. ఇవాళ కోడలి ఇంటికి వెళ్లాడు. ఇక రాణి నిండు గర్భిణి అని కూడా చూడకుండా.. ఆమెపై గొడ్డలి, కత్తితో విచక్షణారహితంగా సత్తయ్య నరికాడు. దీంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న రాణిని చూసి కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు. సత్తయ్యను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## టీజేఎస్ మున్సిపల్ అధ్యక్షుడిగా రాజయ్య

**మంచిర్యాల, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ జన సమితి మంచిర్యాల మున్సిపల్ కార్పొ రేషన్ అధ్యక్షుడిగా సమ్ము రాజయ్య నియమితులయ్యా రు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన సమావేశం లో టీజేఎస్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి బి. బాబన్న ని యామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ.. టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం ఆదేశాల మేరకు ఈ నియామకం చేసినట్లు తెలిపారు.



## రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**మంచిర్యాల, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**
భారత రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓం ప్రకాష్ ను వెంటనే అరెస్ట్ చేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే జితేందర్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ... రాజ్యాంగం వల్లే దేశం నాశనం అవుతుందని, ఆర్థిక వ్యవస్థ దెబ్బ తింటుందని వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తీసినందుకు ఓం ప్రకాష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయనను ఆర్టీసీ మెకానిక్ ఉద్యోగం నుండి తొలగించాలన్నారు. శాంతియుతంగా ఉన్న వాతావరణాన్ని



చెడగొట్టే ఇలాంటి వారిని పోలీసులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి కాంబ్లే మారుతి, ఉపాధ్యక్షుడు సావంత్ రాజవర్ధన్, భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం, దళిత సంఘాల నాయకులు సోన్ కాంబ్లే బాబాసాహెబ్, సోమోరే నాగోరావు, పరత్వాగ్ దత్త, తదితరులు పాల్గొన్నారు.



## పోర్టల్‌లో ఆధార్ నెంబర్ అప్ గ్రేడ్ చేసుకోవాలి

**నిర్మల్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఖజానా శాఖ నుండి వేతనాలు తీసుకుంటున్న ప్రతి ఒక్క ఉద్యోగి ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లోని హెచ్ఆర్ మాడ్యూల్‌లో ప్రతి ఒక్క ఉద్యోగి తన ఆధార్ కార్డు నెంబర్‌ను అదే విధంగా మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేసుకోవాలని జిల్లా ఖజానా అధికారి సరోజ తెలిపారు. ఈ వివరాలను పూర్తి చేసుకున్న తర్వాతనే అక్టోబర్ నెలకి సంబంధించిన వేతనాల బిల్లును ప్రాసెస్ చేసుకోవాలి. ఒకవేళ పై వివరాలను నమోదు చేసుకోకపోతే డిడి వోలకు అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాల బిల్లు లు ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో ఓపెన్ కాదు. కాబట్టి జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి వివరాలను డీడీవోలు కచ్చితంగా నమోదు చేసుకోవాలి. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను అప్డేట్ చేసుకోకపోతే వారికి అక్టోబర్ నెలకి సంబంధించిన వేతనాలు మంజూరు కావు . అదేవిధంగా పై వివరాలను అప్డేట్ చేసుకున్న తర్వాత వాటి పూర్తి వివరాలను వేతనాల బిల్లుకు డిడిఓలు ధ్రువీకరిస్తూ బిల్లుతో పాటు జతపరచాలని జిల్లా ఖజానా శాఖ అధికారి తెలిపారు.

## 'మీడియా స్వేచ్ఛను కాపాడాలి'

**దిలావర్‌పూర్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే మీడియా స్వేచ్ఛను కాపాడాలని టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రధాన కార్యదర్శి భూమయ్య అన్నారు. శనివారం సాక్షి మీడియాపై ఏపీ ప్రభుత్వం చేపడుతున్న కక్ష సా ధింపు ధోరణిని విడనాడాలని కోరుతూ.. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

# పరిహారం చెల్లించాల్సిందే.. డ్రెయినేజీని త్వరగా పూర్తి చేయించాలి



### పురుగుల మందు డబ్బాతో బాధితుల నిరసన

**ముథోల్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

భైంసా మండలంలోని దేగాం గ్రామంలో భైంసా-బోధన్ జాతీయ రహదారి నిర్మాణ పనులు మూడేళ్లుగా కొనసాగుతున్నాయి. ఇటీవల ఏకధాటిగా కురిసిన వర్షాలతో అసంపూర్తిగా నిర్మించిన డ్రెయినేజీ ఉప్పొంగి ప్రవహించడంతో ఇంటి ఎదుట ఆరబెట్టుకున్న సోయా నీళ్లపాలైంది. రోడ్డుకు సమీపంలో ఉన్న పలువురు కుటుంబీకు లు తమ ఇళ్ల ఎదుట సోయా పంటను ఆరబెట్టుకున్నారు. అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డ్రెయినేజీలోని నీరంతా అరబెట్టిన పంటలోకి చేరడంతో పాడైంది. కాంట్రాక్టరుకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉండడంతో తాము పంటను అంతా నష్టపోయామన్నారు. ఈ విషయమై రెవెన్యూ, పోలీసులు, వ్యవసాయ శాఖకు ఫిర్యాదు చేశామన్నారు. శనివారం కాలువ నిర్మాణ పనులు పరిశీలించేందుకు వచ్చిన ప్రాజెక్టు మేనేజర్ అమిత్ మిశ్ర ఎదుట తమ గోడును వెల్లబోసుకున్నారు. నష్టపరిహారం అందించాలని కోరగా.. మేము ఎలాంటి పరిహారమందించమనడంతో రైతులు ఆం దోళన చెందారు. తమకు ఆత్మహత్యే శరణ్యమనంటూ పురు గు మందు డబ్బాలు పట్టుకొని కాలువ వద్ద నిరసన తెలిపా రు. అధికారులు స్పందించి గుత్తేదారులతో నష్టపరిహారం ఇప్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయమై సంబంధిత ఎన్‌హెచ్ ఏఈఈ నరేశ్‌కుమార్‌ను వివరణ కోర గా నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేస్తున్నామన్నారు.

# బాసర సరస్వతీ అమ్మవారి క్షేత్రంలో శృంగేరి పీఠాధిపతి పూజలు







**ముథోల్, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర శ్రీజ్ఞాన సరస్వతి దేవస్థానంలో శనివారం ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది. విజయయాత్రలో భాగంగా దక్షిణామ్నాయ శృంగేరీ శారదా పీఠాధిపతి జగద్గురువు విధుశేఖర భారతీ మహాస్వామివారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో అంజనాదేవి ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారు శ్రీసరస్వతి, మహాకాళి, మహాలక్ష్మీ అమ్మవార్ల గర్భాలయాలలో వేదమంత్రోచ్చరణల మధ్య అభిషేక, హారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**సనాతన ధర్మ పరిరక్షణపై దిశానిర్దేశం...**

పూజల అనంతరం స్వామిజీ భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు చేశారు. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతీ హిందువు కర్తవ్యమని, ధార్మిక విలువలతో జీవించడం సమాజ ఉన్నతికి దోహదం చేస్తుందన్నారు. అనంతరం స్వామిజీ భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసా దాలను అందజేశారు.

**విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం..**

బాసరలో నూతనంగా నిర్మించిన లలితా చంద్రమౌళీశ్వర ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామిజీ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించారు. వేలేటి రాజేందర్ శర్మ ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, మహా సంకల్పం వంటి కార్యక్రమాలు జరిగాయి. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, ఆలయ ఈవో అంజనాదేవి, బాసర గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## సౌండ్ సిస్టం అందజేత

**సోనాల, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

సోనాల మండలంలోని కేశవ్ గూడ, మహాదు గూడ గ్రామాల్లో తుల శ్రీనివాస్ పర్యటించారు దండారి, దీపావళి పండుగ సందర్భంగా తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సౌండ్‌బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజనులు ఎంతో సంతోషంగా ఉండే వారని వారన్నారు. ప్రతి గిరిజన గూడేలకు 10వేల చొప్పున చెక్కును అందించే వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు దండారి ఉత్సవాలకు చెక్కులు ఇవ్వలేన్నారు. కార్యక్రమంలో బోథ్ సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ప్రశాంత్, యువ నాయకులు ఇర్ల అభిలాష్, యాల్ల సుధీర్ రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.











# ఆదివాసీ యువత చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### గుస్సాడీలతో కలసి కోలాటం ఆడిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఇంద్రవెల్లి, అక్టోబర్ 18 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ యువత అన్ని రంగాల్లో రాణించాలంటే ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఇంద్రవెల్లి మండలంలోని డొంగర్ గావ్లో దండారీ ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గుస్సాడీలు ఎమ్మెల్యే సాంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేన్ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మనిషికి చదివే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని యువతి, యువకులు చదువును మధ్యలో ఆపకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు గొప్పవన్నారు. దీపావళి పండుగ ఆదివాసీలకు ప్రత్యేకమైనదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దండారి ఉత్సవాల నిర్వహణకు 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. త్వరలో దండారి ఉత్సవాలకు సంబంధించిన చెక్కులను ఇస్తామన్నారు. తదనంతరం గుస్సాడీలతో కలసి చచ్చోయ్ అటను ఆడి పాడారు. డోలకను వాయిస్తూ... గుస్సాడీల నృత్యాలను తిలకించారు.













# ఉట్టిపడిన ఆదివాసీ సంస్కృతి

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఇంట దండారి ఉత్సవాలు



- పాల్గొన్న నాలుగు గ్రామాల దండారి బృందాలు
- ఆకట్టుకొన్న గుస్సాడి, చాచోయ్ నృత్యాలు
- దండారి సంబరాన్ని విక్షేందుకు భారీగా తరలివచ్చిన జనం
- ఆనందంలో మునిగి తేలిన అడవి బిడ్డలు
- దండారి బృందాలతో కలిసి నృత్యం చేసిన ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్







(ప్రభాత సమాచారం ప్రత్యేక ప్రతినిధి)

ఆదివాసీ సంస్కృతిలో విశిష్ట ప్రాధాన్యత కలిగి ఉన్న దండారి సంబురాలు అడవి ఒడిలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గుస్సాడి,చాచోయ్-చాయ్ నృత్య గానాలతో గోండుగుడాలు మైమర్చిపోతున్నాయి. శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఉట్నూర్ లోని తన నివాసంలో దండారి బృందాలకు ఆతిత్య మిచ్చారు. రాజంపేట, టక్కుగూడ, దుర్గాపూర్, కల్లూర్ గూడ గ్రామాలకు చెందిన దండారి బృందాలు పాల్గొన్నాయి.దండారి బృందాలకు ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ దంపతులు వారి కాళ్ళు కడిగి స్వాగతం పలికారు. ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన సంబరాల్లో దండారి బృదాలు నృత్య గానాలు ప్రదర్శించారు. దండారి వేడుకలకు వీక్షేందుకు వేలాది మంది హాజరయ్యారు. దీపావళి సందర్భంగా దండారి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.తమ సంస్కృతిని, సంప్రదాయలను కంటికి రెప్పల్లా కాపాడుకొనే ఆదివాసులు దండారి ఉత్సవాలను ఎంతో నిష్ఠతో నిర్వహిస్తారు. అంగరంగ వైభవం సాగిన దండారి ఉత్సవాలు ఎమ్మెల్యే ఇంట ఆదివారం కూడ సాగనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ మాట్లాడుతు ఆదివాసులు తమ సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు.







